# ప్రజాస్వరం


PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ సంపుటి : 18 సంచిక : 303 ఆదివారం, జూన్ 29, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam


MHR TV





# చాలా దూరంలో ఉన్నా మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు

## - వ్యోమగామి శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ


ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత ఆస్ట్రోనాట్ శుభాన్షు శుక్లాతో మాట్లాడారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన మొదటి భారతీయుడు శుభాన్షు శుక్లాతో శనివారం నాడు ప్రధాని మోదీ ఇంటరాక్ట్ అయ్యారు. ఐఎస్ఎస్ లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించినందుకు యాక్సియం 4 గ్రూప్ కెప్టెన్ అయిన శుభాన్షు శుక్లాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు ప్రధాని మోదీ. "మీరు భారతదేశానికి చాలా దూరంలో ఉండొచ్చు, కానీ ప్రజల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు" అని శుభాన్షు శుక్లాతో మోదీ అన్నారు. ఈ అంతరిక్ష యాత్ర ఒక కొత్త శకానికి నాందిగా పేర్కొన్న ప్రధాని మోదీ ఇలా అన్నారు: "ఈ సమయంలో, మన ఇద్దరం మాత్రమే మాట్లాడుకుంటున్నాం. కానీ 140 కోట్ల మంది భారతీయుల భావాలు నాతో ఉన్నాయి. నా స్వరంలో భారతీయులందరి ఉత్సాహం, ఆలోచనలు కలగలిసి ఉన్నాయి. అంతరిక్షంలో భారత జాతీయ పతకాన్ని ఎగురవేసినందుకు మీకు హృదయపూర్వక అభినందనలు. మీ మిషన్ గ్రాండ్ సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తూ శుభాన్షు శుక్లాకు శుభాకాంక్షలు' తెలిపారుశుభాన్షు శుక్లా ఆరోగ్యం, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు ప్రధాని మోదీ. అందుకు తాను బాగానే ఉన్నానని, సురక్షితంగా ఉన్నానని గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సమాధానం ఇచ్చారు. ఇంటర్నేషన్ స్పేస్ స్టేషన్ నుంచి తన అనుభవాలను పంచుకున్నారు. "నాకు శుభాకాంక్షలు తెలిపినందుకు ప్రధాని మోదీకి, 140 కోట్ల మంది భారతీయులకు ధన్యవాదాలు. ఐఎస్ఎస్‌లో చాలా బాగుంది. ఇదో కొత్త అనుభూతి. నేను చాలా సంతోషంగా, సురక్షితంగా ఉన్నాను. భూమి నుంచి ఐఎస్ఎస్ వరకు నా ప్రయాణం కేవలం నా ఒక్కడిదే కాదు, దేశం చేసిన జర్నీ" అని శుభాన్షు శుక్లా ప్రధాని మోదీతో అన్నారు.

**న్యూఢిల్లీ :** భారతదేశం పటంలో కనిపించే దానికంటే "చాలా గొప్పగా" కనిపిస్తుందని, చాలా పెద్దగా ఉందని భారత వ్యోగమగామి శుభాన్షు శుక్లా తన అంతరిక్ష అనుభవాన్ని పంచుకున్నారు. ఇక్కడి నుంచి మొదటగా భూమిని చూశాను. భూమిని చూసిన తరువాత, మొదటి ఆలోచన ఏమిటంటే భూమి పూర్తిగా ఒకటిగా కనిపిస్తుంది. బయటి నుండి ఎలాంటి సరిహద్దులు కనిపించవు. ఐఎస్ఎస్ నుంచి మొదటిసారిగా భారతదేశాన్ని చూసినప్పుడు, చాలా గొప్పగా, చాలా పెద్దగా కనిపిస్తుంది. నార్మల్ మ్యాప్ మీద చూసే దానికంటే చాలా పెద్దగా అనిపించింది' అని శుక్లా తెలిపారు. "మనం భూమిని అంతరిక్షం నుంచి చూసినప్పుడు, సరిహద్దులు లేనట్లు, దేశాలు లేనట్లు అనిపిస్తుంది. భూమి మన అందరికీ ఇల్లు లాంటిది. అందులోనే మనమందరం ఉన్నాము" అని అన్నారు. "నేను చిన్నతనంలో వ్యోమగామిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. అయితే, మీ నాయకత్వంలో, దేశం తన కలలను నెరవేర్చుకునే అవకాశం వచ్చింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉంది" అని శుక్లా అన్నారు. యాక్సియం 4 స్పేస్ మిషన్‌లో భాగంగా బుధవారం నాడు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఐఎస్ఎస్ కి వెళ్లి చరిత్ర సృష్టించారు. రాకేష్ శర్మ రష్యన్ వ్యోమనౌకలో ప్రయాణించిన 41 సంవత్సరాల తర్వాత మరో భారత వ్యోమగామి అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే తొలిసారి. అంతరిక్షంలోకి తీసుకెళ్లిన 'గజర్ కా హల్వా'ను తోటి వ్యోమగాములతో పంచుకున్నారా అని ప్రధాని మోదీ అడిగారు. దీనికి వ్యోమగామి శుభాన్షు శుక్లా సమాధానమిస్తూ: "అవును. నేను గజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా, ఆమ్రస్ వంటి కొన్ని సాంప్రదాయ భారత ఆహార పదార్థాలను నా వెంట తెచ్చాను. ఇతర దేశాల నుండి వచ్చిన తోటి వ్యోమగాములకు మన వంటల గొప్పతనాన్ని రుచి చూడాలని కోరాను" అన్నారు. శుక్లాతో జరిగిన సంభాషణలో, అంతరిక్షంలోని పరిస్థితుల గురించి మరియు ఆయన ఎలా అలవాటు పడుతున్నారనే దాని గురించి కూడా ప్రధాని మోదీ అడిగారు.దీనికి ఆయన సమాధానమిస్తూ: "ఇక్కడ ప్రతిదీ భిన్నంగా ఉంది. మేము ఒక సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్నాము మరియు నేను వివిధ వ్యవస్థల గురించి తెలుసుకున్నాను కానీ ఇక్కడకు వచ్చిన తర్వాత, ప్రతిదీ మారిపోయింది ఇక్కడ, చిన్న విషయాలు కూడా భిన్నంగా ఉంటాయి ఎందుకంటే అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేదు, ఇక్కడ నిద్రపోవడం ఒక పెద్ద సవాలు ఈ వాతావరణానికి అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది." భూమి నుండి 28 గంటల ప్రయాణం తర్వాత, స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేష్ షటిల్ 'గ్రేస్' జూన్ 27న ఉదయం 6:21 గంటలకి ఐఎస్ఎస్ హార్మనీ మాడ్యూల్‌తో అనుసంధానం

2లో..

# డీఎన్ఏ పరీక్షలు పూర్తి

## - విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 260గా నిర్ధారణ




అహ్మదాబాద్ : అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారి గుర్తింపు ప్రక్రియ ముగిసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 260 అని అధికారులు అధికారికంగా ధృవీకరించారు. గుర్తు పట్టడానికి వీలులేని విధంగా ఛిద్రమైన మృతదేహాలను గుర్తించేందుకు చేపట్టిన డీఎన్ఏ పరీక్షలు

2లో..

# బుద్ధి మార్చుకోని పాకిస్థాన్

## - ఉగ్ర క్యాంపులకు భారీగా నిధుల సాయం



**ఇస్లామాబాద్** భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారీ నష్టాన్ని చవిచూసినప్పటికీ, పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే తన పాత పంథానే కొనసాగిస్తోంది. ఇటీవల భారత సైన్యం ధ్వంసం చేసిన ఉగ్రవాద స్థావరాలను పాక్ తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు పాక్ ప్రభుత్వం, దాని గూఢచార సంస్థ ఐఎస్ఐ ఉగ్ర

2లో..

# బంగ్లాకు షాకిచ్చిన మోడీ..

## - అనేక వస్తువులపై దిగుమతి ఆంక్షలు
## - బంగ్లా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం




**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం భారత వ్యతిరేక వైఖరిని అవలంబించడం.. అక్కడ మైనారిటీలుగా ఉన్న హిందువులపై దాడులను పట్టించుకోకపోవడంపై బంగ్లాపై మోడీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. మైనారిటీలపై దాడుల గురించి భారత్ ఎన్నిసార్లు బంగ్లాదేశ్‌కు చెప్పినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలేలా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బంగ్లాదేశ్ నుంచి దుస్తులు,

2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

- జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చి 'దగా క్యాలెండర్' అమలు చేస్తున్నారని విమర్శ
- నిరుద్యోగుల 'ఛలో సచివాలయం'కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టీకరణ
- తమ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేసిన హరీశ్ రావు
- అసెంబ్లీలోనూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని వెల్లడి



**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని,

2లో..

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు

# రంగం సిద్ధం

**బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి.**

- ▶ రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- ▶ జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక
- ▶ విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి

**న్యూఢిల్లీ :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.తెలంగాణతో పాటు ఏపీలోనూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల జరగనుంది. ఈ మేరకు ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కేవలం 3 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. రాజ్యసభ ఎంపీ, పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 30వ తేదీన నామినేషన్లు స్వీకరించడం, ఉపసంహరణ సైతం అదే రోజు ఉంటుందన్నారు. నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ జులై 1న పూర్తవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కీలకమైన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ అధ్యక్షుడి మార్పు జరిగింది. బండి సంజయ్ అధ్యక్షుడిగా తెలంగాణలో బీజేపీ బాగా పుంజుకుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

ఈ క్రమంలో తెలంగాణలో కాషాయ దళం పగ్గాలను బండి సంజయ్ నుంచి కిషన్ రెడ్డి చేతికి అప్పగించింది అధిష్టానం. 2018 ఎన్నికలతో పోల్చితే 2023లో బీజేపీ ఎక్కువ సీట్లు, ఓట్ల శాతంతో స్పష్టమైన మార్పు చూపించింది. ఏపీలో ప్రస్తుతం పురంధేశ్వరి బీజేపీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆమె రాజమహేంద్రవరం లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా సైతం ఘన విజయం సాధించారు.

## హైదరాబాద్

# అభివృద్ధి ఆగదు

## - పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్** ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్న ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను ప్రభుత్వం తొలగించింది, హీరో నాగార్జున స్వయంగా ఎన్ కన్వెన్షన్ కు చెందిన రెండెకరాలు అప్పగించి నగరాభివృద్ధి కి సహకరించారని రియల్ హీరో అయ్యారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొండాపూర్ - ఓఆర్ఆర్ ఫ్లైఓవర్ ను ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత ప్రసంగించారు. హైదరాబాద్ కు వలస వచ్చిన వారిపై దౌర్జన్యాలు జరిగితే పీజేఆర్ అండగా నిలిచారుని సీఎల్పీ నేత గా పీజేఆర్ పోరాటం అందరికీ తెలుసన్నారు. పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్ లా ఉండేదన్నారు. పీజేఆర్ పోరాటం వల్లనే నగరానికి కృష్ణా జలాలు వచ్చాయని నగర ప్రజలు మంచి నీటి అవసరాలు తీరాయంటే అది పీజేఆర్ చలువనే అన్నారు. హైటెక్ సిటీ

2లో..

## జూలై 8 న వైఎస్సార్ అభిమానుల
# ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్ దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్. రాజశేఖర్రెడ్డి జయంతి సందర్భంగా వచ్చేనెల 8వ తేదీన వైఎస్సార్ అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు వై. ఈశ్వరప్రసాద్ రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్లోని ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్లో ఆయన వైఎస్సార్ అభిమానులతో కలిసి జూలై 8న నగరంలో నిర్వహించనున్న వైఎస్సార్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాపూర్లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్లో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని నగరంలో ఉన్న వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. వైఎస్సార్ ఒక యుగ పురుషుడు అని, ప్రతీ పేద గుండె తడిని చూశాడు కాబట్టే మహానేత అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఏపీ.రెడ్డి, వైఎస్సార్సీపీ ఇంటలెక్చువల్స్ విభాగం ప్రధాన కార్యదర్శి చొక్కం సంజీవయ్య, పి.ఎస్.కష్ణ మోహన్రెడ్డి, డాక్టర్ బీఎంకే.రెడ్డి, వి సురేష్రెడ్డి, బి. మధుసూదన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇయ్యాల్టి నుంచి తరాశ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్

**హైదరాబాద్** జ్యూయలరీ బ్రాండ్ ది హౌస్ ఆఫ్ ఎంబీజే సంస్థ, రాజస్థాన్ పోల్కీ, వజ్రాభరణాలను ప్రదర్శించేందుకు "తరాశ్" పేరుతో ఈ రెండు రోజులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో ఎగ్జిబిషన్ ను నిర్వహించినట్లు తెలిపింది. రాబోయే వివాహ సీజన్ దృష్టిలో ఉంచుకుని, ప్రతి నగనూ ప్రత్యేకమైన డిజైన్తో, అత్యుత్తమ నైపుణ్యంతో, మాణిక్యాలతో తయారు చేయించా మని ఎగ్జిబిషన్ నిర్వాహకులు గౌతమ్ సోని, అభిషేక్ సోని మీడియాకు తెలిపారు. తాము హైదరాబాద్లో గత 13 సంవత్సరాలుగా ప్రదర్శన నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## ప్రజాధనాన్ని దోచుకున్న వారు
# చరిత్రలో "కొట్టు"కుపోయారు

**- ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు**
**- సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు** ప్రజాధనాన్ని దోచుకుని దుర్వినియోగం చేసిన నాయకులు చరిత్రలో "కొట్టు"కు ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బద్వేల్ లో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రం ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సాయపడాలని అటువంటి వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. చెత్త నుండి సంపద సేకరించే విధంగా సచివాలయ ఉద్యోగస్తులు ఆలోచన విధానాలు ఉండాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతిరోజు సేకరించి చెత్త నుండి ప్లాస్టిక్ను వేరుచేసి 40 రోజులు పాటు మట్టిలో విలువ చేస్తే రైతులకు ఉపయోగకరమైన కంపోస్ట్ సంపద ను అందించగలుగుతామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దత్తత గ్రామాల దిశగా అధికారులు ప్రజలను ప్రేరేపించాలని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చే సమయానికి సంవత్సర క్రితం గ్రామాల అనుసంధానం లేకుండా దుర్భర స్థితిలో ఉన్న రోడ్లకు రోడ్ల అభివృద్ధికి కొన్ని కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు డ్రైనేజ్ అభివృద్ధి వంటి పనులను కేంద్రం రాష్ట్ర నిధులతో ప్రణాళిక బద్ధంగా ముగిస్తామని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

## ఊర చెరువు తూముకు షెట్టర్ బిగించండి సారు

బాన్సువాడ, కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామ ఊర చెరువు తూముకు షట్టర్ చెడిపోయి సంవత్సరం అయింది.

గతంలో కూడా ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినచో వచ్చి తాడులతో కట్టినారు. ఇప్పుడు వర్షానికి చెరులోకి వచ్చిన నీరంతా వృధాగా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే షట్టర్ బిగించాలని రైతులు కోరుకుంటున్నారు.

## బిబిపేటలో హనుమాన్ చాలీసా పారాయణం

బాన్సువాడ, బిబిపేటలో శనివారం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించడం జరిగింది. ఇలా ప్రతి శనివారం ఉదయం 8 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం చేయబడును కావున సమస్త హిందూ భక్తులు, హనుమాన్ మాల ధారణ భక్తులు మరియు అయ్యప్ప దీక్షా భక్తులు మరియు హనుమాన్ భక్తులు మహిళా సోదరీమణులు అందరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## నారాయణగూడలో హిందూ దేవతలను
## అవహేళన చేసిన వ్యక్తి అరెస్ట్

గోషామహల్, హైదరాబాద్లోని నారాయణగూడలో హిందువులు రాళ్లకు పూజలు చేస్తారని అవహేళనగా మాట్లాడిన ఓ ముస్లిం వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, హిందూ మనోభావాలను పరిరక్షించిన పోలీసులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు

## ఘట్ కేసర్ లో త్వరగా
# డే కేర్ సెంటర్ నిర్మించాలి

మేడ్చల్, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 2407 ప్రకారం 29 జిల్లాల్లో ఒకటి చొప్పున, హైదరాబాదు, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హనుమకొండ జిల్లాల్లో రెండేసి మల్టీ-సర్వీస్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. మల్కాజిగిరికి కేటాయించిన కేంద్రాన్ని ఘట్కేసర్లో ఏర్పాటు చేయాలని టాస్కా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పీవీ జయంతి సందర్భంగా
## ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం

ఖైరతాబాద్, 104వ పీవీ జయంతి సందర్భంగా శనివారం నెక్లెస్ రోడ్లోని పీవీ జ్ఞానభూమిలో మాజీ ప్రధాని నరసింహారావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉచిత ఐ స్క్రీనింగ్ క్యాంప్ను ప్రారంభించారు. పీవీ విద్యా, ఆర్థిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. వంగరలో స్మృతివనం, మెమోరియల్ సెంటర్ వచ్చే జయంతికి పూర్తి చేస్తామని తెలిపారు. పీవీ జీవితం యువతకు ఆదర్శమని మంత్రి అన్నారు.

## జయంతి సందర్భంగా
# శాసనసభలో ఘన నివాళులు

నాంపల్లి, తెలంగాణ శాసనసభలో భారతరత్న పి. వి. నరసింహారావు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.
లాబీ హాల్లో పీవీ చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సభాపతి ప్రసాద్ కుమార్, ఇతర శాసన సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవీ గారి ఆర్థిక సంస్కరణల వల్లే దేశ అభివృద్ధి సాధ్యమైందని నేతలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయాలన్నది మన బాధ్యతగా నేతలు తెలిపారు.

## త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

పటాన్చెరు, పటాన్ చెరు డివిజన్ లోని చిన్న వాగు సమీపంలోని స్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 49 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో ప్రహరీ గోడ, చితి మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు ఉన్నారు.

## వట్టుపల్లి నూతన ఎస్సైగా
# బాధ్యతలు చేపట్టిన లవ కుమార్

ఆందోల్, సంగారెడ్డి జిల్లా వట్టుపల్లి మండల కేంద్రంలో నూతన ఎస్సైగా లవ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు నూతనంగా వచ్చిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి శ్రీ వైకుంఠాపురంలో
# సుదర్శన నరసింహ హెూమం

నారాయణఖేడ్, సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠాపురంలో సుదర్శన నరసింహ హెూమ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం వెంకటేశ్వర స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని ఆలయ పురవీధుల మీదుగా జరిపించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు.

## గద్వాల చేరుకున్న
# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గద్వాల, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల ప్రాజెక్ట్ పర్యటన నేపథ్యంలో శనివారం గద్వాలకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, సరితా, తిరుపతయ్యలు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ టి. శ్రీనివాస్ రావు, ఈఎన్సీ, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు ఉన్నారు. అనంతరం మంత్రి కాన్వాయ్ జూరాల వద్దకు బయలుదేరుతారు.

## అనాధ విద్యార్థినులను తీర్థయాత్రకు
# పంపిన రాజ్ కుమార్ రెడ్డి




నారాయణపేట,నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాధ విద్యార్థినులు, సిబ్బంది బిఆర్పిసి రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో తీర్థయాత్రకు బయలుదేరారు. పేట డిపోకు చెందిన బస్సులో సంబంధిత అధికారులు వారిని తీసుకెళ్లారు. డిపో మేనేజర్ లావణ్యతో కలిసి డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి బస్సు యాత్రను శనివారం ప్రారంభించారు. వసతి గృహం నిర్వాకుల విజ్ఞప్తి మేరకు ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## గ్రామ స్వరాజ్యం స్థాపిస్తాం: ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ స్వరాజ్యం స్థాపిస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం ఆనందగిరి మండలంలోని వాయల సీంగారంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దశలవారీగా అన్ని గ్రామాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని సదుపాయాలతో కూడిన భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ఉన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు తాజా సమాచారం

నాగార్జునసాగర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారాన్ని ప్రాజెక్ట్ అధికారులు శనివారం వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 514.20 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు. కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జలాశయానికి అవుట్ ఫ్లో 450 క్యూసెక్కులు, ఇన్ ఫ్లో నిల్ క్యూసెక్కులుగా ఉందని తెలిపారు.

## రాథోడ్ సురేందర్ను
# సత్కారించిన మాజీ జడ్పిటీసీ



ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు
సదాశివనగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు సత్కరించారు. సదాశివనగర్ మండలం సజ్జ నాయక్ తండా కు చెందిన సురేందర్ గిరిజన అభివృద్ధికోసం అయన చేస్తున్న కృషి అభినందనీయం రాజేశ్వర్ అన్నారు.

## చాలా దూరంలో ఉన్నా
## మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు

(డాకింగ్) అయింది. సిబ్బంది అధికారికంగా ఉదయం 8:23 కి ఐఎస్ఎస్ లోకి ప్రవేశించారు. నాసాకు చెందిన ఎక్స్పెడిషన్ 73 సిబ్బంది స్వాగతం పలికారు. శుక్లా అధికారికంగా స్పేస్ స్టేషన్ పిన్ను పొందారు, ఐఎస్ఎస్ కి ప్రయాణించిన 634వ వ్యోమగామిగా గుర్తింపు పొందారు. ఏఎక్స్-4 టీం ఐఎస్ఎస్ లో సుమారు 14 రోజులు గడుపుతుంది. ఎక్స్పెడిషన్ 73 సిబ్బందితో కలిసి వివిధ పరిశోధనా ప్రాజెక్టులపై పని చేస్తుంది.

# డీఎన్ఏ పరీక్షలు పూర్తి

పూర్తయ్యాయని, చివరి మృతదేహాన్ని కూడా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని అధికారులు తెలిపారు. ఈ విషయంపై అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ జోషి మాట్లాడుతూ, "విమాన ప్రమాదానికి సంబంధించి చివరి మృతదేహం డీఎన్ఏ నమూనా కూడా సరిపోయింది. ఆ మృతదేహాన్ని వారి కుటుంబానికి అప్పగించాం. దీంతో మృతులందరినీ వారి కుటుంబాలకు చేర్చినట్లయింది" అని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ముగ్గురు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు.జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్కు బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో ఒకరు మినహా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద స్థలంలో ఉన్న మరికొందరు కూడా మృతి చెందారు. తొలుత మృతుల సంఖ్య 270 వరకు ఉండవచ్చని అంచనా వేసినప్పటికీ, పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం ఆ సంఖ్య 260 అని అధికారులు వెల్లడించారు. మొత్తం 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒక కెనడియన్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జూన్ 23 నాటికే 259 మృతదేహాలను గుర్తించగా, ఒక మృతదేహం గుర్తింపు మాత్రం డీఎన్ఏ పరీక్షల కారణంగా పెండింగ్లో ఉంది. తాజాగా ఆ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో మొత్తం లెక్క తేలింది.

# బుద్ధి మార్చుకోని పాకిస్థాన్

సంస్థలకు అండగా నిలుస్తున్నాయని స్పష్టం చేశాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించేందుకు ఆ దేశ ప్రభుత్వం, ఐఎస్ఐ భారీగా నిధులు సమకూరుస్తున్నాయి. భవిష్యత్తులో వైమానిక దాడుల నుంచి సులభంగా తప్పించుకునేందుకు వీలుగా నియంత్రణ రేఖ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతాలను దీనికోసం ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని నిఘా వర్గాలు గుర్తించాయి. కేవలం శిబిరాలను పునరుద్ధరించడమే కాకుండా, భవిష్యత్తులో దాడుల నుంచి తప్పించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్-పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఏమార్చే అధునాతన సాంకేతిక పరికరాలను అమర్చుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్లో భాగంగా పాకిస్థాన్లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ దాడుల్లో జైషే మహమ్మద్, లష్కరే తొయిబాకు చెందిన పలు స్థావరాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి.

# బంగ్లాకు షాకిచ్చిన మోడీ..

జనపనార దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనపనార, టెక్స్టైల్ ఉత్పత్తుల దిగుమతులను తగ్గిస్తూ.. కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శుక్రవారం జారీ చేసిన నోటిఫికేషన్లో ముంబైలోని నవా షెవా పోర్ట్ తప్ప.. బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనపనారను ఏ భూ మార్గం లేదా సముద్ర మార్గాల ద్వారా భారత్లోకి అనుమతించబోమని పేర్కొంది. బంగ్లాదేశ్ నుంచి భారత్లోకి దిగుమతి అయ్యే జనపనారపై సుంకాలు లేకపోవడంతో గత కొంత కాలంగా దేశంలోని జనపనార పరిశ్రమ తీవ్ర నష్టాలను చవిచూస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశంలో జనపనార పరిశ్రమతో పాటు రైతులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదు

మహారాష్ట్ర కు తరలి పోకుండా పీజేఆర్ పోరాటం చేశారన్నారు. తెలంగాణ లో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తుందని.. హైదరాబాద్ కు ఢిల్లీ,చెన్నై,బెంగళూరు,ముంబై పోటీ కాదు న్యూయర్,టోక్యో,సింగపూర్ లతో మనం పోటీ పడాలన్నారు. నగరాభివృద్ధి కి కొందరు అవాంతరాలు,అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళు న్నామని తెలిపారు.కోర్ అర్బన్ రీజియన్,సెమీ అర్బన్ రీజియన్,రూరల్ తెలంగాణ గా విభజించి ముందుకు అడుగులు వేస్తున్నామని ఢిల్లీ నగరం కాలుష్యం కారణంగా నివసించ లేని పరిస్థితిలో ఉందన్నారు. చెన్నై లో వరద కష్టాలు,బెంగుళూరు లో ట్రాఫిక్ కష్టాలు ఉన్నాయి. ముంబై, చెన్నై, బెంగళూరు నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. రాజకీయాల ముసుగులో ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే వారిని క్షమించ వద్దు గచ్చిబౌలిలో భూముల్లో ఐటీ కంపెనీలు తీసుకువచ్చి లక్షలాది మంది ఉపాధి కల్పించాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని మండిపడ్డారు. గచ్చిబౌలి భూములపైన న్యాయపోరాటం చేసి సాధించుకుని లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మేం ఆగబోమన్నారు. రాబోయే 100 యేళ్లకు సరిపోయేలా నగరాభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం రోడ్ల వెడల్పు, అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్లు నిర్మించబోతున్నామని తెలిపారు. డీజిల్ బస్సు ల వల్ల హైదరాబాద్ లో కాలుష్యం పెరుగుతుందని వాటిని జిల్లాలకు తరలించామన్నారు. నగరంలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సు లను తీసుకు వస్తున్నాం, ఆటోల కొనుగోలు పైన నిషేధాన్ని తొలగించి ఎలక్ట్రికల్, సీఎన్ జీ ఆటోలకు అనుమతి ఇస్తున్నామన్నారు. నగరంలో నాలాల కబ్జాల కారణంగా వర్షపు నీరు రోడ్ల పైకి వస్తోంది, హైడ్రా తో ఆక్రమణలు తొలగిస్తున్నామని గుర్తుచేశారు.40 ఏళ్లుగా బీఆర్ఎస్ నాయకుల ఆక్రమణలో ఉన్న బతుకమ్మ కుంట ను అభివృద్ధి చేస్తున్నాం. డిసెంబర్ 9 లోపు విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేస్తామన్నారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ ని నిర్మిస్తున్నాం, ప్రపంచం అంతా భారత్ ఫ్యూచర్ సిటీ వైపు చూస్తోంది, 2029 లో శేరిలింగంపల్లి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు విడిపోయే అవకాశం ఉందన్నారు. మన్మోహన్ సింగ్, జైపాల్ రెడ్డి వల్ల హైదరాబాద్ కు మెట్రో వచ్చింది పీవీ నరసింహారావు వల్ల ఐటీ వచ్చింది, ప్రధాని మోదీ వల్ల హైదరాబాద్ నగరానికి ఇప్పటివరకు ఏం వచ్చిందో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. బెంగళూరు, చెన్నై, ఏపీ కి మెట్రో రైల్ ఇచ్చారు, గుజరాత్ కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారు, గుజరాత్ కు సబర్మతి, ఢిల్లీ కి యమునా, ఉత్తర ప్రదేశ్ కు గంగా ఇచ్చారు, మరీ మన మూసీ రివర్ ఫ్రంట్ కు ఎందుకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ పైన ఎందుకు ఈ వివక్ష ఎందుకో చెప్పాలన్నారు. అభివృద్ధి లో భేషజాలు లేవు..మీ వెంట వస్తామని స్వయంగా కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లి నేను అడిగాను నగరానికి వస్తున్న అమిత్ షా ను కలిసి మా మెట్రో కు, ట్రిబుల్ ఆర్ కు, మూసీ కి అనుమతులు ఇవ్వాలని కోరతామన్నారు. మెట్రోలో తెలంగాణ తొమ్మిదో స్థానానికి దిగజారింది, ఇది కిషన్ రెడ్డి కి కనిపించడం లేదా.? ఎవరు కుట్ర లు చేస్తున్నారో, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనించాలనికోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్కు బదులుగా 'దగా క్యాలెండర్'ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత తలపెట్టిన 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు.
నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం" అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం" అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు. "ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని నిలిపివేశారా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వారి హక్కుల సాధనలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

## రూ. 20 లక్షల విలువైన 24 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఒకరు అరెస్టు
- రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం
- రంగంపేట వద్ద సంఘటన




**తిరుపతి** రంగంపేట మార్గంలో అక్రమ రవాణా చేస్తున్న 24 ఎర్రచందనం దుంగలతో పాటు, వాటిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం నుంచి భాకరాపేట సెక్షన్ నాగపట్ల బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శనివారం తెల్లవారుజామున రంగంపేట – శ్రీనివాస మంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి కారు ఆపి ఒక వ్యక్తి దిగి పారి పోతుండగా అతనిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో 24ఎర్రచందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 20 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. దుంగలు సహా అరెస్టు అయిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అతనిని విచారించగా, ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహేతర సంబంధం

### – వివస్త్రను చేసి దాడి

**వరంగల్** వివాహేతర సంబంధాలు ఇద్దరి జీవితాలను కాదు, కొన్ని కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాలు సైతం తీస్తున్న ఘటనలు గత కొన్ని రోజులుగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఘటన జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న కారణంగా ఓ మహిళను వివస్త్రను చేసి దాడి చేయడంతో పాటు ప్రైవేట్ భాగాల్లో జీడిపోసి హింసించారు.వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కారణంతో వివాహిత పై దాడి చేసి వివస్త్రను చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల క్రితం ఓ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహితను ఆమె బంధువులు చెట్టుకు కట్టేసి కొట్టారు. అంతటితో ఆగకుండా ఆమె వివస్త్రను చేసి దాడి చేశారు. అయినా శాంతించని మహిళ బంధువులు జననాంగాల్లో జీడిపోసి చిత్రహింసలకు గురిచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడి చేసిన వివరాలు సేకరిస్తున్నారు.తాటికాయల గ్రామానికి చెందిన ఓ యువతికి పదేళ్ల క్రితం ములుగు మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అతడికి సమీప బంధువైన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకొని, కొన్నిరోజుల కిందట ఆ మహిళతో కలిసి వెళ్లిపోయారు. తన భర్త వేరే మహిళతో వెళ్లిన విషయాన్ని స్వగ్రామమైన తాటికాయలకు వచ్చి మహిళ తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో ఆ మహిళ తల్లిదండ్రులు, బంధువుల చుట్టుపక్కల గాలించారు. పారిపోయిన ఇద్దరిని వెతికి ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకొచ్చి వారిపై దాడి చేశారు. ఇలాంటి పనులు చేస్తే మా పరువు ఏమవుతుందని, కూతురి జీవితం నాశనం అవుతుందంటూ ఇద్దరిని కొట్టారు. తన భర్తతో వివాహేతర సంబందం పెట్టుకున్న మహిళపై దాడి చేసి ఏం మందు పెట్టావు అంటూ వివస్త్రను చేశారు. అనంతరం ఇద్దరికి గుండు గీయించారు. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ వద్దని వేడుకుంటున్నా ఆమెను వివస్త్రను చేసి జననాంగాల్లో జీడి పోసి చిత్రహింసలు పెట్టారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ తరువాత నుంచి దాడికి గురైన ఇద్దరు ఆచూకీ లేదని సమాచారం.

## శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

### - విద్యావంతులుకండి



సిరివెళ్లమండల పరిధిలోని యర గుంట్ల గ్రామంలో శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి మంచి విద్యావంతులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇంద్రావతి అన్నారు. మండల పరిధిలోని ఎస్. జి. టి .ఆర్. ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ కళాశాల లో అన్ని నూతన వసతులు కల్పించడం జరిగింది అని, కళాశాలలో ఐదు రకాల కోర్సులు ఉన్నాయని తెలియజేశారు, విద్యార్థుల నాణ్యమైన బోధనకై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోచేరండి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అందించే లెక్చరర్ లు ఉన్నార అన్నారు. 1 బీఎస్సీ హానర్సలో కంప్యూట ర్ సైన్స్ మ్యాథమెటిక్స్ 2. బీకాం హనర్స్ లో కంప్యూటర్ అప్లికేషన్స్, కామర్స్, 3 బిఎస్సి హానర్స్ లో కెమిస్ట్రీ బాటని 4. బీఎస్సీ హనర్స్ లో జువాలజీ బాటని, 5 బి ఏ హానర్స్ లో హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులు ఉన్నాయన్నా రు. ఈ సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్లో చేయబడునని తెలిపా రు. కళాశాలలో విద్యార్థులు త్వరగా చేరాలన్నారు. క్రమ శిక్షణకు నాణ్యమైన విద్యకు సత్ ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వబడును. మంచి వాతా వరణంలో కళాశాలలో తరగ తుల నిర్వహణ లో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. పీహెచ్డీ, నెట్ మరియు సెలెట్ వంటి విద్యార్హత లు గల అను భ వజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రయోగ శాలల అన్ని సౌక ర్యాలు ఉన్నా యన్నారు. రకరకాలైన పుస్త కాలతో కూడిన గ్రంధాలయం ఉంద న్నారు. వివిధ రకాలైన క్రీడల లో మంచి శిక్షణ ఇస్తున్నా మన్నారు. విద్యార్థినీ విద్యార్థు లకు ప్రత్యేక టాయిలెట్ సౌక ర్యం ఉందన్నారు. కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉంద న్నారు. స్కిల్ హబ్ ఎంటర్ ప్రిపరేషన్ షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా నైపుణ్యం పెంపొందించి సర్టిఫికెట్ కోర్సు ల నిర్వహణ ద్వారా విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు. పీజీ ఎంట్రన్స్ ఎక్జామినేషన్స్ కొరకు ఉచిత శిక్షణ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ అడ్మి షన్ల కొరకు సీనియర్ అసి స్టెంట్ సిహెచ్ శివప్రసాద్ 9885140595 కు, సీనియర్ అసిస్టెంట్వై గురు రమేష్ 8187879784 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ

## మహా న్యూస్ చానెల్‌ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్** బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసిన మహా న్యూస్ ఛానెల్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరిశీలించారు. దాడి వివరాలు ఆరా తీసారు. మంత్రి మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షిస్తామని, దాడి చేసిన వారిని ఇప్పటికే గుర్తించమని అన్నారు.

మహా టివి మీద జరిగిన దాడి ప్రజాస్వామ్యం మీద దాడి. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగవ స్తంభం. తప్పును తప్పుగా ప్రజాస్వామ్యంలో ప్రజల ముందు ఉంచే బాధ్యత మీడియా ది. వ్యక్తిగతంగా వార్తలు వస్తున్నాయని ట్వీట్ చేసి కార్యకర్తలను రెచ్చగొట్టి దాడి చూపించారు.

ఈ దాడి తో వారి రాజకీయ విలువల ఎలా తగ్గిపోతున్నాయో అర్థమవుతుందని అన్నారు. అధికారంలో ఉన్న ఒక విధంగా..అధికారం కోల్పోయిన తర్వాత మరో విధంగా వ్యవహరిస్తూ దాడులు చేస్తున్నారు. మీడియా మీద దాడి వివక్ష కోల్పోయి దాడి చేశారు. పోలీస్ అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలి.. ఇది ప్రజాస్వామ్యం మీద దాడి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గించేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ఎవరు వ్యవహరించిన కఠినంగా వ్యవహరించాలి. దాడి పై హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా ముఖ్యమంత్రి తో మాట్లాడడం జరిగింది . దాడి చేసిన వారిని గుర్తిస్తున్నాం.. సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు.. ఇప్పటికే కొంత మంది నీ అరెస్ట్ చేసాం.. మిగిలిన వారిని పట్టుకుంటామని అన్నారు.

## సురక్షా 360 కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత

విజయవాడసురక్షా 360 కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం ప్రారంభించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలోని ప్రతి ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా సురక్ష డివైన్ ఏర్పాటు చేసారు. 28 స్టేషన్ అధికారులకు సురక్షా డివైన్ కిట్ అందజేసారు.మంత్రి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు అంతా నిరంతర సి.సి.కెమెరాల పర్యవేక్షణలో సి.సి.కెమెరాల ఏర్పాటుకు సహకరించి అంధరికి ధన్యవాదాలు. సురక్షా 360 అనేది పోలిసింగ్ లో ఒక నూతన అధ్యాయం కొత్త ఒరవడి . ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ భద్రత అంటే కేవలం భరోసా కాదు నిరంతర పర్యవేక్షణ కూడా అందుకే మొదటి సారి నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సి.సి.కెమెరాల కవరేజ్ విజయవంతంగా చేసిందని అన్నారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్28 శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02 తేదీ వరకు మూడు రోజుల పాటు సాక్షాత్కార వైభవోత్సవాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. వాహనసేవల కోసం పెద్దశేష, హనుమంత, గరుడ వాహనాలను సిద్ధం చేశారు.మొదటి రోజు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రెండో రోజు జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై, మూడో రోజు జూలై 02వ తేదీ గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**జూలై 03న పార్వేట ఉత్సవం** జూలై 03వ తేదీన ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 ? 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జూన్ 30వ తేదీ నుండి జూలై 03వ తేదీ వరకు నిత్య కళ్యాణోత్సవం, తిరుప్పావడ సేవ, జూలై 01వ తేదీ స్వర్ణపుష్పార్చన, జూలై 02వ తేదీ అష్టోత్తర శతకలశాభిషేకం సేవలను రద్దు చేశారు.


## తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

### - జిల్లా కలెక్టర్



**తిరుపతి :** జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని దీనిని జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం ఉదయం స్థానిక ఎస్. వి. వైద్య కళాశాల సామాజిక విభాగం నందు ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు కోసం ఏర్పాటు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీ హరి రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మొదటిసారి జిల్లాల వద్దే అందించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారు ప్రతి శనివారం, ఆదివారం మునుపటి జిల్లాల ఆధారంగా సేవలు అందించడం కోసం తీసుకున్న నిర్ణయం అభినదనీయం అని అన్నారు. ఈ యొక్క రిజిస్ట్రేషన్ తిరుపతిలో మొట్టమొదటిసారిగా ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఈ సేవలను జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మక్కువ చూపించడంతో ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మొట్టమొదటిసారిగా ఇక్కడ ప్రారంభించడం రిజిస్ట్రేషన్ కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించేముందు మరియు తరువాత నేను 2025 మార్చి 23న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 6మందిలో ఒకరిగా ఏపీఎంసీ సభ్యుడిగా నియమించబడ్డానని తెలిపారు. ఏప్రిల్ 1న ఏపీఎంసీ కార్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం క్యాంపస్, విజయవాడలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశాను. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇదివరకే స్లాట్ యందు నమోదు చేసుకున్న వారికి వైద్యుల యొక్క డిగ్రీ రిజిస్ట్రేషన్, రీ–రిజిస్ట్రేషన్, మరియు రెన్యువల్స్, ఎన్ ఓ సి లు, జారీ చేయడం కోసం రాష్ట్రంలో ప్రతి శని, ఆదివారాలలో సేవలు అందించాలనే ఉద్దేశంతోలో భాగంగా నేడు రేపు తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు మరియు ఇతర డాక్టర్లు తమకు సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ సేవల కోసం విజయవాడ వరకు రావాలిసిన అవసరం ఉందని దీని ద్వారా ఇబ్బందులు ఎదుర్కనే వారని ఈ ఇబ్బందలు తగ్గించడం కోసం మెడికల్ కౌన్సిల్ ఆద్వర్యంలో జిల్లా స్థాయిలోనే రెన్యువల్ , రీ రెన్యువల్ తదితర సేవలు అందించడం కోసం పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మే 7న ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాను. గతంలో నేను 2014 నుండి 2019 వరకు సభ్యుడిగా మరియు వైస్ చైర్మన్ గా పనిచేశాను.

## జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో శిల్పా వెంచర్ పేరుతో కేసీ కెనాల్ ను ఆక్రమించుకొని కేసీ కెనాల్ పై శిల్పా వెంచర్ వేసి 7 వేల ఎకరాలకు రైతులకు నీరు వెళ్లకుండా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని కేసులు పెట్టాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శిల్ప వెంచర్ ఆళ్లగడ్డలోనే కాదు నంద్యాలలో కడపలో కూడ కేసీ కెనాల్ ను ఆక్రమించుకొని రైతులకు నీరు వెళ్లకుండా ఆక్రమించుకొని వెంచర్లు వేయడం జరిగింది వీటన్నిటి పైన తగు చర్యలు తీసుకోవాలని నేను అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది హైకోర్టు నుంచి కూడ ఆర్డర్స్ తీసుకొని రావడం జరిగింది అని కచ్చితంగా నేను అసెంబ్లీ వెళ్లే లోపు వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే 200 మంది రైతులు అలాగే శిల్పా వెంచర్ లో ఇళ్ళు తీసుకొని మోసపోయిన బాధిత కుటుంబాలను తీసుకొని ధర్నాకు దిగాల్సి వస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడారు అలాగే ఆళ్లగడ్డ రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా చూడాలని. ఎక్కువగా పంటలు వేసేది ఆళ్లగడ్డ రైతులే అని వారెవరు నష్టపోకూడదని ప్రతి ఒక్క రైతుకు నీరు అందేలాగా చూడాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులకు తెలియజేశారు

## దేవుని కడప, ఒంటిమిట్ట ఆలయాలను పరిశీలించిన టిటిడి జేఈవో

**తిరుపతి** కడప జిల్లాలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం, అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పరిశీలించారు. కడప, ఒంటిమిట్ట ఆలయాల పరిధిలో శనివారం ఆయన వేరువేరుగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. త్వరలోజరుగనున్న బాలాలయం కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ గర్భాలయంలో, పోటు గదిలో వర్షం నీరు లీకేజీలు లేకుండా చూడాలని, విద్యుత్ పాత వైర్లు తొలగించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గర్భాలయంలో పైభాగాన ఉన్న కాలం చెల్లిన కొయ్య దంతెలను తొలగించే అంశం, ఆలయంలో అవసరమైన గ్రానైట్ పనులు,పోటు పెంపు, పీఏసీ వద్ద లిఫ్ట్ ఏర్పాటు, ఆలయం చుట్టూ రోడ్ల విస్తరణ, విలువైన వస్తువులు భద్రపరుచుకునేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు, భక్తులకు సౌకర్యవంతంగా పార్కింగ్, నూతన వాహన మండపం, తదితర మరమ్మతుల పనులపై నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు.పుష్కరిణి వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ అధికారులకు సూచించారు.అనంతరం ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి ఆలయం పరిసరాలలో జరుగుతున్న పనులపై జేఈవో సమీక్ష నిర్వహించారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింతగా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద భక్తులకు కనిపించేలా శంఖు చక్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆలయం సమీపంలో 27 నక్షత్రాలు చెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఒంటిమిట్ట ఆలయ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

## మహారాష్ట్ర ప్రజలు హిందీ

### భాషకు వ్యతిరేకం కాదు

**ముంబై** ;మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, అయితే 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు.భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేమన్నారు. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది.మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి.

## హుజూర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు

హుజూర్ నగర్ కరక్కాయలగూడెం కి చెందిన రైతు పొలం రిజిస్ట్రేషన్ తర్వాత ప్రొసీడింగ్ పేపర్స్ కోసం వెళ్తే ధరణి ఆపరేటర్ 20 వేల లంచం డిమాండ్ చేసీగు.

చివరకు 12 వేలకి ఒప్పందం చేసుకొని రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. డబ్బులు తీసుకునే క్రమంలోఏసీబీ అధికారులు . రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్
హైదరాబాద్ ఆదివారం 29, జూన్ 2025

## స్వేచ్ఛ వోటార్కర్ మరణం పట్ల

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్** సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన స్వేచ్ఛఅకాల మరణం బాధాకరం అన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. స్వేచ్ఛ కుటుంబానికి మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సకాలంలో సహకార రుణాలు చెల్లించాలి



**రాయచోటి :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కడప డిసిసి బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్, ప్రత్యేక విధుల అధికారి బి. గుర్రప్ప కోరారు. శనివారం సంబేపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో గుర్రపు ఆధ్వర్యంలో సహకార సంఘం అధికారులు ,సిబ్బంది మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభ్యున్నతికి మార్గదర్శకాలుగా నిలవాలని సూచించారు .సహకార సంఘాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంఘాల అధికారులు, సభ్యులదేనని తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి సంఘ సభ్యులు, రైతులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచే బ్యాంకులని వివరించారు. రైతులు కూడా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని సూచించారు. వాయిదాలు మీరిన బకాయిల పై సెక్షన్ 71 సదస్సు నిర్వహించి 22 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి. చంద్రశేఖర్, మేనేజర్ ఆంజనేయులు సంబేపల్లి సహకార సంఘం సీఈవో సాబ్ జాన్, సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సహకార సిబ్బంది సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో జాబ్ మేళ

### పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి






**కొవ్వూరు** కొవ్వూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ... కొవ్వూరులో సంవత్సరకాలంలో మూడోసారి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దాదాపు ఇప్పటి వరకు 1200 మంది ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఈరోజు కొవ్వూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 400 నుండి 500 మంది ఉద్యోగాలకు కలిగే అవకాశాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తుందని నిరుద్యోగులు అందరు కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన టుమెన్ కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ , మాజీ చైర్ పర్సన్ చిన్ని మరియు జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు , బీజేపీ నాయకులు ఃఎ ముత్యాలరావు , ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి , ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పావని , లోకల్ కోఆర్డినేటర్ సస్య తదితరులు పాల్గొన్నారు.

## ఆ పేరు మారిస్తే అందోళనకు దిగుతాం

**- మాజీ మంత్రి తలసాని**

**హైదరాబాద్** హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. 6 గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి..మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే మేము కొనసాగించడం జరిగింది. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారని అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టీ, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పిజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు. తిమ్మిని బొమ్మిని చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.



## కార్యకర్తలకు ఎల్లవేళలా వైకాపా అండ

**రాయచోటి :** కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జిల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.టపాసులు సంఘటన కేసులో లక్కిరెడ్డిపల్లి లో అక్రమంగా నమొదయిన 19 మంది వైఎస్ఆర్ సిపి నేతలకు శుక్రవారం విజయవాడ హైకోర్టు తో పాటు లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.కేసులో రిమాండ్ లో వున్న అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి గారితో పాటు మరో వ్యక్తి మండ్ల సుబ్బరాయుడు కి లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు కేసులో ఉన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారి తో పాటు 15 మందికి శుక్రవారం విజయవాడ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అక్రమ కేసుల్లో భాగంగా ప్రభుత్వం అడ్డగోలుగా పోలీసులను వాడుకుని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నీ అరెస్ట్ చేయడం తో కోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాక్షేత్రంలో న్యాయమే గెలిచిందని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని,తప్పుడు కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురిచ ేయాలను కోవడం వారి చేతగానిత నంగా అభివర్ణించారు.ప్రజలు కు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దృష్టి సారించాలని యిలా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు పేర్కొంటున్నారు.

## కడప నగర ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలి

- ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..
- భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహారావు 104 వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు
- ఎన్.డి. విజయజ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు



**బద్వేలు** కడప నగరంలోని 50 వార్డులపై కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె కడపలోని ఇందిరాభవన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కడప నగర వార్డు సభ్యుల పదవీ కాలం 13-03-2026తో ముగియనున్నట్లు తెలిపారు. ఇంకా సుమారు తొమ్మిది నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇప్పటి నుండే నగర ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు. వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ విజయాన్ని సాధించి కడప మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కేలా అన్ని శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.
ఆర్.ఎస్.ఎస్. ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబోలె గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సామ్యవాదం(సోషలిస్ట్), లౌకిక వాదం (సెక్యులరిజం) అనే పదాలను తొలగించాలని కోరారు. బిజెపికి రాజ్యాంగం అవసరం లేదని మనుస్మృతి కావాలని విజయజ్యోతి మండిపడ్డారు. సంవిధానం వీరికి అసహనంగా ఉంటుంది, ఎందుకంటే అది సమానత్వం, లౌకికత్వం, న్యాయం గురించి మాట్లాడుతుంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి అవసరం ఉన్నది భారతీయ రాజ్యాంగం కాదు, మనుస్మృతి. వీరు బహుజనులు మరియు పేదల హక్కులను హరించి, వారిని మళ్లీ గులా ములుగా మార్చాలనుకుం టున్నారు. సంవిధానం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి తిసుకోవడం వీరి అసలైన అజెండా. ఆర్ఎస్ఎస్ కలలు నిజం కావు ? మేము వారిని ఎప్పటికీ విజయవంతం కాకుండా అడ్డుకుంటాం. ప్రతి దేశభక్తుడు చివరి శ్వాస వరకు రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాడు.

**భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త**

**పి.వి. నరసింహారావు**

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరై, పి.వి.గారి చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1991 నుండి1997 వరకు 6 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 20 సంవత్సరాలు శాసన సభ్యునిగా ,రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా సేవలందించారు. దక్షిణ భారతదేశం నుండి తొలి భారత ప్రధాని పీవీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి మలుపు తిప్పినవని, దేశ భద్రత, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. పార్టీలో పలు స్థాయిలలో పనిచేసిన నాయకులకు పి.వి.గారి జీవితం ప్రేరణగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, రఫీ ఖాన్ స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మామిళ్ళ బాబు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, ముబారక్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు, శీలం గంగయ్య, సద్దాం, సిద్ధిక్, సయ్యద్ షామీర్ హుస్సేన్, యూసుఫ్, హమీద్, కరిముల్లా ఫజులుల్లా, పాలెం హరిప్రసాద్, పాలగిరి శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు.కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

## వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి పార్థసారథి

**విశాఖపట్నం** గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్య నిర్వహణ అధికారులు ఆనందకుమార్, రమణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు నాదస్వర వేదమంత్రా ల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
ముందుగా మంత్రి స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. తదుపరి నాదస్వరలతో వేదమంత్రాల నడుమ బేడా మండపం ప్రదక్షిణ చేసి స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి, ప్రసాదం అందజేశారు.

## వైకాపావి అసత్య ప్రచారాలు

**తిరుపతి** వైసిపి నాయకులు మాపై అసత్య ప్రచారాలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నంలో అభాస పాలవుతున్నారని తిరుపతి నగర డిప్యూటీ మేయర్ మునికృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.
తిరుపతిలో శుక్రవారం జరిగిన వైసిపి సభలో పెద్దిరామచంద్రారెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి టిడిపి పార్టీ పై దుష్ప్రచారంశ్రీ చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ టిడిపి పార్టీ పై ఆరోపణల చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలులో ఉన్న వైసిపి నాయకులు గ్రహించలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పు

**- తప్పు పట్టిన బీఆర్ఎస్**




**హైదరాబాద్** ఐదు రూపాయల భోజనంఅన్నపూర్ణ కేంద్రాలకు ఇందిరా క్యాంటిన్ లు అని పేరు మార్చాలనే ఆలోచనను బీఆర్ఎస్ తప్పు పట్టింది. బల్దియా స్టాండింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనకు దిగింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు నేతలు ధర్నా చేసారు.



%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999